






# పాఠ్య ప్రణాళిక



- ఉపాధ్యాయుని పేరు : కె. సురేష్
- విషయము : సాంఘిక శాస్త్రము
- తరగతి : 6 వ తరగతి
- పాఠ్యాంశము : 6.4.1 ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన భూస్వరూపాలు
- పాఠశాల పేరు : జి. ప. ఉ. పాఠశాల (బాలురు), శ్రీకాళహస్తి
- తేది : నవంబరు
- కాలం : 40 నిమిషాలు
- పీరియడ్లు : 06

| క్ర. సం. | సోపానాలు | బోధనాభ్యసన ప్రక్రియ | మూల్యాంకన సాధనాలు | మూల్యాంకన ఆధారాలు |
|---|---|---|---|---|
| 1 | ముద్రోముద్దనం | ***మొత్తం తరగతి కృత్యం:-***<br><br>"ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన భూస్వరూపాలు" అనే పాఠ్యాంశం ఆధారంగా ఆలోచింప చేసే ప్రశ్నలు అడుగుతాను (కొన్ని చిత్ర పటాలను చూపిస్తూ)<br>1. మనం నివసిస్తున్న భూమి సమతలంగా ఉన్నదా?<br>2. భూమిపై సమతలంగా లేదు. మరి ఏమేమి కలవు?<br>3. కొండలు, పర్వతాలు, మైదానాలు, నదులు మొదలగు వాటిని ఏమంటారు?<br>4. ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రధానమైన పర్వతాలు, నదులు, పీఠభూములు ఏవి?<br>పై ప్రశ్నలకు పిల్లలు చెప్పే సమాధానాలను నల్లబల్లపై వ్రాసి చెప్పబోయే పాఠ్యాంశాన్ని "ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన భూస్వరూపాలు" అని నల్లబల్లపై రాస్తాను. ఈ రోజు మనం "ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన భూస్వరూపాలు " గురించి తెలుసుకుందాము. | **పరిశీలన**<br><br> | **టీచర్ ప్లానర్**<br> |
| | ముఖ్యాంశాలు: భావనలు | <u>ప్రస్తుత పీరియడ్ పథకములోని ముఖ్యాంశాలు: భావనలు:</u><br><br>○ కొండలు – నల్లమల కొండలు – పర్వతాలు – పీఠభూములు – మైదానములు – ఆంధ్ర ప్రదేశ్ – మైదానప్రాంతం – డెల్టా – ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన భూస్వరూపాల చిత్తు చిత్రం – దక్షిణ భారతదేశ ప్రధాన భూస్వరూపాలు.<br><br>సురేష్ శ్రీకాళహస్తి - 9441775926 | అట్లాసు<br>గ్లోబు<br>మ్యాపులు<br>చార్టులు<br>ప్రాజెక్టులు<br>ఇతర సంబంధ సాధనాలు | పాఠ్యపుస్తకములు<br>ప్రామాణిక గ్రంథాలు<br>వార్తా పత్రికలు<br>స్క్రాప్ బుక్స్<br>జీవిత చరిత్రలు<br>ఇతర గ్రంథాలు |

<table>
<tr><th>క్ర. సం.</th><th>సోపానాలు</th><th>బోధనాభ్యసన ప్రక్రియ</th><th>మూల్యాంకన సాధనాలు</th><th>మూల్యాంకన ఆధారాలు</th></tr>
<tr><td>2</td><td>విషయ అవగాహన కోసం కృత్యాలు</td><td>తరగతిలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా జట్లు చేస్తాను. ఒక జట్టులో 4లేదా 5 మంది ఉండేలా చూస్తాను. ఒక్కొక్క జట్టుకూ ఒక్కొక్క చర్చనీయాంశము కేటాయిస్తాను.<br><br>[ చ ర్చ నీ యాం శా లు ]<br><br>✓ నల్లమల కొండలు<br>✓ పర్వతాలు<br>✓ పీఠభూములు<br>✓ మైదానములు<br>✓ ఆంధ్ర ప్రదేశ్<br>✓ డెల్టా<br>✓ దక్షిణ భారతదేశ ప్రధాన భూస్వరూపాలు.<br><br>భావనలను నల్లబల్లపై రాయాలి. తరువాత ఎంపిక చేసిన ఈ విషయాలను (భావనలను) జట్లలో చర్చింప చేసి వారియొక్క వ్యక్తిగత నోట్ పుస్తకాలలో, ఈ ముఖ్యాంశాలకు చెందిన ప్రశ్నలను, వాటికి సమాధానాలను రాసుకొని జట్లవారీగా ప్రదర్శించాలి. జట్లవారీగా చెప్పిన సమాధానాలను నల్లబల్లపై రాసి, కీలక ప్రశ్నలకు విద్యార్థులు చెప్పిన సమాధానాలను పోల్చాలి. వివరించాలి.</td><td>పరిశీలన<br><br></td><td>టీచర్ ప్లానర్<br><br></td></tr>
<tr><td>3</td><td>పాఠ్యాంశాన్ని చదవడం - ప్రశ్నించడం ప్రతిస్పందించడం</td><td>○ విద్యార్థులు అందురూ వ్యక్తిగతంగా క్షుణ్ణంగా చదవమని చెప్పి అర్థంకాని పదాలను నోట్ పుస్తకంలో రాసుకోమనాలి. తరువాత వారు వ్రాసుకున్న కష్టమైన అర్థంకాని పదాలను విద్యార్థులచే చెప్పించే ప్రయత్నం చేయాలి, పిల్లలు చెప్పిన సమాధానం సరికాకపోతే వివరించాలి.<br><br>❑ మీది పర్వత ప్రాంతమా? పీఠభూమా లేదా మైదనమో వీనిలో ఏ కోవకు చెందినదో తెలుసుకొనుము.<br>❑ భూస్వరూపాలను కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ పటంను చూసి నెల్లూరు, వరంగల్, అదిలాబాద్, గుంటూరు, కృష్ణా, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలలో ఏవి పీఠభూమి ప్రాంతానికి చెందుతాయో కనుక్కోండి.<br>❑ నల్లమల కొండలు, వెలిగొండలు, బైసాన్ కొండలు ఏ ఏ జిల్లాలలో కలవో తెలపండి.<br>❑<br><br>సురేష్ శ్రీకాళహస్తి - 9441775926</td><td>జట్టుపని<br></td><td>పిల్లల డైరీ<br><br></td></tr>
</table>

| క్ర. సం. | సోపానాలు | బోధనాభ్యసన ప్రక్రియ | మూల్యాంకన సాధనాలు | మూల్యాంకన ఆధారాలు |
|---|---|---|---|---|
| 4 | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన- ప్రశంసం | ప్రస్తుతం మన పాఠ్యాంశానికి సంబంధించిన సమకాలీన అంశాలపై అనుబంధ ప్రశ్నలు పిల్లలచేత అడగ నివ్వాలి. లేదా ఈ సామర్థ్యాన్ని విద్యార్థులలో సాధించడానికి కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వివరిస్తాను. చర్చిస్తాను. అవి సమకాలీన అంశాలను ప్రతిబింబించాలి.<br>• డెల్టా ప్రాంతంలోని రెండు ముఖ్యమైన నగరాల పేర్లు తెలుపండి.<br>• ఆంధ్ర ప్రదేశ్ లో పడమట గల పీఠభూమి పేరేమి?<br>• మైదాన ప్రాంతంలో గల పట్టణాలకు ఉదాహరణ ఇమ్ము.<br>• కృష్ణా, గోదావరి నదులు ఎక్కడ పుడుతున్నాయి?<br>• మైదాన ప్రాంతాలలోని ప్రజల జీవన విధానాన్ని వర్ణింపుము.<br>• డెల్టాల లక్షణాలు ఏవి?<br>• పీఠభూమి లక్షణాలను తెలుపుము.<br>• తూర్పు కనుమలకు గల మారు పేర్లను తెలుపుము. | జట్టు కృత్యాలు<br><br> | పిల్లల డైరీ<br><br><br> |
| 5 | విషయావగాహన సమాచార నైపుణ్యాలు | పాఠ్యాంశమునందు వివిధ పేరాలను చదివించి వాటిపై ప్రశ్నించి విషయావగాహనను పరీక్షించడం. విద్యార్థులను జట్టుగా చేసి "మీ అభ్యసనను మెరుగుపరుచుకోండి." అనే అంశం క్రింద విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నలపై చర్చింప చేయాలి.<br>• ప్రధాన భూస్వరూపాలు ఏవి?<br>• పర్వతాలకు ఉదాహరణనిమ్ము.<br>• మైదనాలకు ఉదాహరణనిమ్ము.<br>• పీఠభూములకు ఉదాహరణనిమ్ము.<br>• ఆంధ్ర ప్రదేశ్ లోని సరస్సులు ఏవి? | జట్టు కృత్యాలు<br>ఇంటి పని<br><br> | సంఘటన రచన<br>పిల్లల డైరీ<br><br> |

సురేష్ శ్రీకాళహస్తి - 9441775926

<table>
<tr><th>క్ర. సం.</th><th>సోపానాలు</th><th>బోధనాభ్యసన ప్రక్రియ</th><th>మూల్యాంకన సాధనాలు</th><th>మూల్యాంకన ఆధారాలు</th></tr>
<tr><td>6</td><td>పట నైపుణ్యాలు - ప్రాజెక్టు పని<br>ప్రశంస - సునిశితత్వం</td><td>

**విద్యార్థులను జట్లుగా చేసి జట్లలో గుర్తింపచేయడం, చర్చింపచేయడం.**

- ❖ అట్లాసు లేదా ఆంధ్ర ప్రదేశ్ పటాన్ని తీసుకోండి.
- ❖ మైదాన ప్రాంతంలోని జిల్లాలను గుర్తించండి.
- ❖ మైదాన ప్రాంతంలో ప్రవహించే ముఖ్యమైన నదులను గుర్తించండి.
- ❖ తీరమైదానానికి తూర్పు వైపున ఏముందో గుర్తించండి.
- ❖ ఆనకట్టలు డెల్టా ప్రాంత నేలలను ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో ఆలోచించండి.
- ❖ కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతంలో ఏ ఏ జిల్లాలున్నాయో గుర్తించండి.
- ❖ కృష్ణా నదిలో కలిసే రెండు నిచ్చ నదులను గుర్తించండి.
- ❖ కృష్ణా నదిపై నిర్మించిన రెండు పెద్ద ఆనకట్టలను గుర్తించండి.
- ❖ ఆంధ్రప్రదేశ్ పటం ప్రధాన భూస్వరూపాలను చిత్తు చిత్రం తయారుచేయండి.
- ❖ భారతదేశ పటంలో మైదానాలు, పీఠభూములు, కొండలు, నదులను రంగులతో గుర్తించండి.

</td><td>

**పరిశీలన**







</td><td>

**పిల్లల ప్రాజెక్టులు**







</td></tr>
<tr><td>7</td><td>మైండ్ మ్యాపింగ్</td><td>


ఇలా విద్యార్థులు తాము నేర్చుకున్న భావనలకు సంబంధించిన మైండ్ మ్యాపింగ్ ద్వారా స్వయంగా పరీక్షించుకుంటారు. నల్లబల్లపై విద్యార్థులచే చేయిస్తాను. అలాగే విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, పట నైపుణ్యాలు, ప్రాజెక్టుపని, ప్రశంసకు సంబంధించిన ప్రశ్నలు పిల్లల నోట్ బుక్స్ లో వ్రాయిస్తాను.

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>పర్వతాలు</th><th>పీఠభూములు</th><th>మైదానాలు</th></tr>
<tr><td>ఎత్తు</td><td></td><td></td><td></td></tr>
<tr><td>లక్షణాలు</td><td></td><td></td><td></td></tr>
<tr><td>ఉదాహరణ</td><td></td><td></td><td></td></tr>
<tr><td>ఉపయోగాలు</td><td></td><td></td><td></td></tr>
<tr><td>విస్తరించిన జిల్లాలు</td><td></td><td></td><td></td></tr>
<tr><td>నివాసాలు</td><td></td><td></td><td></td></tr>
</table>

</td><td>

**పరిశీలన**






</td><td>

**పిల్లల నోటుపుస్తకాలు**





</td></tr>
</table>

| క్ర. సం. | సోపానాలు | బోధనాభ్యసన ప్రక్రియ | మూల్యాంకన సాధనాలు | మూల్యాంకన ఆధారాలు |
| --- | --- | --- | --- | --- |
| 8 | సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతి నమోదు | పాఠం పూర్తి అయిన వెంటనే విద్యా ప్రమాణాల ఆధారంగా విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తాను. పిల్లల స్థాయిని రిజిష్టర్ లో నమోదు చేస్తాను. స్థాయిని బట్టి 'సి' గ్రూపు వారికి తగిన కృత్యాలు తిరిగి కల్పించి 'ఎ' గ్రూపుకు వచ్చేటట్లు చూస్తాను.<br>▪ ఆంధ్ర ప్రదేశ్ లోని నదులు ఏవి?<br>▪ నదులు సముద్రంలో కలిసేచోట భూభాగం ఎందుకు సముద్రంలోనికి చొచ్చుకొని వచ్చు ఉంటుంది?<br>▪ డెల్టా అనగానేమి?<br>▪ డెల్టా ప్రాంతాలు ఏ ఏ పంటలకు అనుకూలం?<br>సురేష్ శ్రీకాళహస్తి - 9441775926 | నమోదు పత్రాలు<br> | పిల్లల నోట్ పుస్తకాలు<br> |

## కీలక పదాలు



















1. **భూస్వరూపాలు**: -భూమిపై మనకు కనిపించే మిట్టపల్లాలు, ఎత్తైన ప్రదేశాల మధ్యగల అంతరాలు మొదలగు వాటిని భూస్వరూపాలు / నైసర్గిక స్వరూపాలు అని అంటారు.
2. **పర్వతం** :- అత్యధిక ఎత్తులను, వాలులను కలిగి వాటి పైన అతి తక్కువ సమతలంను కలిగి ఉన్న భూస్వరూపాన్ని పర్వతం అంటారు.
3. **కొండలు** :- పర్వతాల కంటే ఎత్తు తక్కువగా ఉన్న భూస్వరూపాలను కొండలు అంటారు.
4. **పీఠభూమి** :- పీఠభూములు అనేవి ఎత్తైన ప్రదేశములు. ఇవి విశాలమైన ఉపరితలంను కలిగి ఉంటాయి. వాటి నడుమ అక్కడక్కడ కొండలు ఉంటాయి.
5. **మైదానం** :- సున్నితమైన వాలు కలిగిన సమతల విశాల ప్రాంతాన్ని మైదానం అని అంటారు.
6. **తీరం** :- భూమి మరియు సముద్రం కలిసే ప్రాంతాన్ని తీరం అని అంటారు.

# నోట్స్